రాగం :

తాళం :

రచన : అన్నమయ్య

సంగీతం :

గానం :

# 173. తిరుమల గిరి రాయ

ప॥ తిరుమల గిరిరాయ - తిరుమల గిరిరాయ

దేవరాహుత్తరాయ సురత విన్నాణ రాయ

సుగుణ కోనేటిరాయ ॥తిరుమల॥

చ॥1 సిరుల సింగార రాయ చెలువపు తిమ్మరాయ

సరసవైభవరాయ సకలవినోదరాయ

సిరుల సింగార రాయ చెలువపు తిమ్మరాయ

సరసవైభవరాయ సకలవినోదరాయ

వరవసంతములరాయ వనితల విటరాయ

వరవసంతములరాయ వనితల విటరాయ

గురుతైన తేగరాయ కొండలకోనేటిరాయ

తిరుమలగిరిరాయ దేవరాహుత్తరాయ

సురత విన్నాణ రాయ సుగుణ కోనేటిరాయ

తిరుమలగిరిరాయ

చ॥2 గొల్లెతల వుద్దండరాయ గోపాలకృష్ణరాయ

చల్లువెదజాణరాయ చల్లపరిమళరాయ

గొల్లెతలవుద్దండరాయ గోపాలకృష్ణరాయ

చల్లువెదజాణరాయ చల్లపరిమళరాయ

చెల్లుబడి ధర్మరాయ చెప్పరాని వలరాయ

చెల్లుబడిధర్మరాయ చెప్పరానివలరాయ

కొల్లలైన భోగరాయ కొండలకోనేటి రాయ

తిరుమలగిరిరాయ దేవరాహుత్తరాయ

సురత విన్నాణ రాయ సుగుణ కోనేటిరాయ

తిరుమలగిరిరాయ

చ॥3 సామసంగీతరాయ సర్వమోహనరాయ

ధామవైకుంఠరాయ దైత్యవిభాళరాయ

సామసంగీతరాయ సర్వమోహనరాయ

ధామవైకుంఠరాయ దైత్యవిభాళరాయ

కామించి నిన్నుకోరితే కరుణించితివి నన్ను

కామించి నిన్నుకోరితే కరుణించితివి నన్ను

శ్రీమంతుడా నీకు జయ శ్రీ వేంకటరాయ

తిరుమలగిరిరాయ దేవరాహుత్తరాయ

సురత విన్నాణ రాయ సుగుణ కోనేటిరాయ

తిరుమలగిరిరాయ